


# 6.మమకారం – పాఠ్య ప్రణాళిక



N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

పాఠంపేరు: మమకారం (కథ)

తరగతి: 6 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 15

*సాధించాల్సిన సామార్థ్యాలు:-*

**అ) అవగాహన – ప్రతిస్పందన**

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని కథను అర్థవంతంగా చదివించి, కథను సొంతమాటల్లో చెప్పించడం.మాతృభాషలో నే ఎక్కువగా మాట్లాడించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని కథను మరియూ కరపత్రాన్ని సమగ్రంగా చదివి అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం.

**ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత**

III.స్వీయరచన: పాఠ్యాంశాన్ని అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: మాతృ భాష –ఇతర భాషల వాడకంపై అభిప్రాయాలుచెప్పడం, కరపత్రాలు, లేఖలు తయారుచేయగలగడం.

**ఇ) భాషాంశాలు**

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు,వ్యతిరేఖపదాలు,ప్రకృతి-వికృతులను తెలుసుకొని రాయగల్గడం, పాఠ్యభాగంలో ఇచ్చిన నియోజనాలను పూర్తిచేయడం.

VI.వ్యాకరణాంశాలు: సామాన్య –సంశ్లిష్ట వాక్యాలు గురించి తెలుసుకోవడం.

VII.ప్రాజెక్టు పని: ప్రాజెక్టు వర్కు ద్వారా పాడుపు కథలు సేకరించడం.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

అవసరం కోసం ఆంగ్ల భాషను నేర్చుకుంటాం.కానీ దానిమీద వ్యామోహంతో మాతృభాషను నిరాదరించడం సరికాదు, వాడగలిగిన ప్రతిచోటా మాతృభాషనే వాడాలి. అని చెప్తూనే ఉమ్మడి కుటుంబాలలో ఉండే అనుబంధాలను,అనురాగాలను విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

ఆ) ప్రక్రియ : కథ      * భయానకం సుఖతరం కరుణోరసః అద్భుతాన్తే సుక్లుప్తార్థనో దాత్తాసా కథానికా" అని అగ్నిపురాణం చెప్తుంది.

కథానిక సంపూర్ణము,దోషరహితమైన సాహిత్య ప్రక్రియ. పాత్ర పోషణ, వాస్తవికత, నిర్భకత,సమగ్రత,సంక్షిప్తత, ఏకాగ్రత దీని లక్షణం.

కథ – కథానిక ఈ రెండు ఒకటే .

ఆ) ఆధారం : చిలుకూరి దేవపుత్ర రచించిన 'ఆరు గ్లాసులు' అనే కతా సంపుటి లోనిది . (సంపుటి అనగా వివిధ కథల సమాహారం)

ఇ) ప్రత్యేకత; మాతృ భాషను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజెప్పడం. ఇతర భాషలను నేర్చుకున్నా అన్నీ సందర్భాలలో పరాయి భాషను గొప్పతనం కోసం వాడకపోవడం, మన సంస్కృతిని,సంస్కారాలను విడిచిపెట్టకపోవడం, ఆత్మీయుల మధ్య అనురాగాన్ని చూపించడం,కుటుంబంలోని ఆనందాలను పరిచయం చేయడం.

.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసికొని సొంతమాట్లో చెప్పించడం..

2. మాండలిక పదాలను,పదబంధాలను వాక్యాలలో ప్రయోగించగలగడం.

3. తెలుగు భాషపై మమకారాన్ని పెంపొందించడం.

4. కుటుంబాలలో ఉన్న అనురాగాలను,అనుబంధాలను తెలుసుకోగలగడం.

ఉ). పరిశీలనా గ్రంథాలు: ఆరుగ్లాసులు కథాసంపుటి,తెలుగు బాట-6, తెలుగునిఘంటువు, పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047



## మొదటి సోపానం


| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **వినడం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>ఈ రోజు మనం కుటుంబాలలోని ఆప్యాయత అనురాగాలను తెలుసుకుంటూనే మనం వాడే భాష గొప్పతనాన్ని మరియూ మనం మన భాషను ఎలా నిర్లక్ష్యం చేస్తున్నామో తెలిపే కథను నేర్చుకుందాం !<br>*శీర్షికా ప్రకటనం నల్లబల్ల పైగావిస్తాను*<br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*కథ ప్రక్రియను పరిచయం చేస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br>మమకారం<br><br>**కథ –ప్రక్రియ**<br>1.చెప్పదగిన అంశాన్ని క్లుప్తంగా చెప్పడం.<br>2.సూటిగా చెప్పడం.<br>3.ఏదైనా సందేశాన్ని ఇవ్వగలగడం.<br>4. అంశం వాస్తవానికి దగ్గరగా ఉండాలి.<br>5.పాత్రలు కథకు తగిన రీతిగా ఉండాలి.<br>భాష సరళంగా ఉండాలి | 1. చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>2. చిత్రంలోని అమ్మాయి అమ్మకు తన స్నేహితురాలిని ఎలా పరిచయం చేస్తోంది?<br>3. మీ స్నేహితులు మీ అమ్మానాన్నలను ఏమని పిలుస్తారు?<br>4. 'ఆంటీ,అంకుల్' పదాలకు మీకు తెలిసిన అర్థాలను తెల్పండి?<br><br>**ఇంటి పని .**<br>1.కథ అంటే ఏమిటి?<br>2.మీ కుటుంబంలో ఉన్న మీ తోబుట్టువులు మరియూ మీ బంధువుల పిల్లలు వారి తల్లిదండ్రులను ఏమని పిలుస్తారో తెల్పండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ పీరియడ్ | పాఠం చిత్రాల పరిశీలన – విషయాన్ని ఊహించి చెప్పడం. | **1. ఉపోద్ఘాతం**<br>**పలకరింపు:**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>**పునశ్చరణ:** ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>i) చిత్రాల గురించి మాట్లాడడం<br>పాఠం లోని చిత్రాలను పరిశీలింపజేస్తాను. విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>తరగతి కృత్యంగా ఒక్కొక్క విద్యార్థిచే మాట్లాడిస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br><br> | 1. మొదటి చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>2. చిత్రంలోఎవరెవరు ఏమిచేస్తున్నారు?<br>3. మీ ఇంట్లో ఎవరెవరు ఉంటారు? వారు ఏమేమి పనులు చేస్తుంటారు?<br>4. రెండవ చిత్రంలో ఏమి జరుగుతుంది?<br>5.మూడవ చిత్రంలో పిల్లలు ఏమిచేస్తున్నారు?<br>**ఇంటి పని .**<br>1.మీ ఇంటికి ఎవరైనా వస్తే ఎలా ఆదరిస్తారో రాయండి<br>2.మీకు నచ్చిన చిత్రాన్ని గీయండి. |

## మూడవ సోపానము


| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసన్వ్యాహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ పీరియడ్ | **✱ విద్యార్థులకు సూచనలు**<br><br>ఎండాకాలం సెలవులకని సీత ....<br>............ వార్నింగ్ లాంటిది<br>పరోక్షంగా ఇచ్చింది.<br><br>(పేజీ నెం: 54 & 55) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>✱ పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>✱ పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>✱ ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>✱ పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>✱ ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>✱పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను.<br>తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>✱అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>✱ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం<br><br> | 1 సీత పుట్టిల్లు ఎలా ఉంది?<br>2. పిల్లలు ఏమిచేస్తున్నారు?<br>3.ఇల్లు స్వర్గతుల్యం ఎప్పుడు అవుతుంది?<br><br>1.భరించలేకపోవు = తట్టుకోలేకపోవు<br>2.స్వర్గతుల్యం = స్వర్గంతో సమానం<br><br>ఈ పొద్దు=ఈ రోజు (సొంత వాక్యం వ్రాయండి)<br>✱ ఈ పొద్దు నేను పెందలకడనే నిద్ర లేచాను.<br><br>**ఇంటి పని:**<br>1. సుగుణ,రాధ పిల్లలు బంధువులనుఏమని పిలుస్తున్నారు ?<br>జ) ..................<br>2. రచయితకు ఎందుకు కోపం వచ్చింది?<br>జ) .....................<br>3. ఆచార,వ్యవహారాలు అంటే ఏమిటి?<br>జ)........................... |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ<br>పీరియడ్ | *** విద్యార్థులకు సూచనలు**<br><br>ఆ మరుసటి రోజు ఉదయమే ....<br>............ చిన్న అనిచెప్పారు.<br><br>(పేజీ నెం: 55 & 56) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను.<br>తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం,చార్టు<br><br>**ఇంగ్లీషు - తెలుగు అర్థాలు**<br>కొలీగ్ = తోటి ఉద్యోగి<br>మమ్మి = అమ్మ<br>డాడీ = నాన్న<br>ఫోన్ = చరవాణి<br>కాలేజీ = కళాశాల<br>ఇన్స్ స్పెక్షన్ = తనిఖీ<br>హెల్మెట్ = శిరస్త్రాణం | 1 రచయిత స్నేహితుని పేరు ఏమిటి?<br>జ) రచయిత స్నేహితుని పేరు సత్యం<br>2. రాజు తన స్నేహితుని పిల్లలతో ఎందుకు ఇంగ్లీషులో మాట్లాడాలనుకున్నాడు?<br>జ) సత్యం గుంటూరు లో చదివేటప్పుడే ఇంగ్లీషు బాగా మాట్లాడేవాడు. సత్యం భార్య బెంగుళూరులో దొరసానుల పెంపకంలో చదువుకున్న మలయాళ స్త్రీ.కాబట్టి పిల్లలు కూడా పూర్తిగా ఆంగ్లమే మాట్లాడతారని అనుకున్నాడు.<br><br>**ఇంటి పని:**<br>1.సత్యం గురించిమీకు తెలిసిన విషయాలు చెప్పండి?<br>జ) ....................<br>2. రాజు సత్యం పిల్లలని ఏమని పరిచయం చేసుకున్నాడు?<br>జ) ......................<br>3. రాజుకు జరిగిన అనూహ్య సంఘటన ఏమిటి?<br>జ)............................ |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు – అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5 వ<br>పీరియడ్ | లోపలకి వచ్చి కూచో మామా!......<br>............... ఎందుకో నా కళ్ళలో నీటి పొర ...... (సంక్షిప్తం)<br><br>(పేజీ నెం: 56 & 57) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* * ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను. తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం, మండలిక పద పట్టిక<br><br>మండలిక పదాలు<br>1.పొద్దున్న = ఉదయం<br>2. అద్దో = అదిగో<br>3. కూచో= కూర్చో<br>4. మామా = మామయ్య<br>5. మొగం = ముఖము<br>6. నించీ = నుండీ<br>7 . రావల్ల = రావాలి | 1. రాజుని సత్యం పిల్లలు ఏమని సంబోధించారు?<br>జ) మామా!<br>2. ఇంగ్లీషు భాష ను ఎంతవరకు వాడాలి?<br>జ) అవసరమైన వరకే వాడాలి.<br>3. సత్యం భార్య నేర్చుకున్న భాష ఏమిటి?<br>జ) తెలుగు.<br>**ఇంటి పని:**<br>1. రాజు సత్యం కుటుంబం గురించి ఏమని ఊహించుకున్నాడు?<br>జ)....................................<br>2. రాజుకు ఎదురైన సంఘటన రాయుము.<br>జ)....................................<br>3. రాజుకన్నీటి వెనుక ఉన్న కారణం ఏమిటి?<br>జ)................................ |

# 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ పీరియడ్ | రచయిత పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>* బొమ్మల ఆధారంగా రచయితఎవరో గుర్తించి చెప్పమంటాను<br>రచయిత పరిచయం-చదివించుట - వివరణ<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని రచయిత పరిచయాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ రచయిత గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం,చార్టు<br><br> | 1. ప్రస్తుత పాఠ్యభాగ రాచయిత పేరేమిటి??<br>జ).చిలికూరి దేవపుత్ర.<br>2. ATA అనగా?<br>జ) అమెరికా తెలుగు అసోషియేషన్<br><br>**ఇంటి పని:**<br>దేవపుత్ర గారి ఇతర రచనలను తెల్పండి.<br>……………………………….<br>రచయిత వివరాలు తెల్పుతు ఒక చార్టును తయారుచేయుము. |

## 5 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**ఉక్తలేఖనం**<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | తుల్యం – తేటతెల్లం – తీవ్రత –ప్రతీక – వాత్సల్యం – జీవనశైలి- అనర్థకం-నిశ్చితాభిప్రాయం మొ.వి.<br><br>**ఇంటి పని:**<br>* తప్పుగా రాసిన పదాలను సరిచేసి రాసి మరలా దోషాలు లేకుండా రాయుటకు సాధన చేయండి. పదాలకు అర్థాలను తెలుసుకొని సొంతవాక్యాలను రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**సామర్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠ్యాంశ సంబధిత ప్రశ్నలను అడగడం ద్వారా పాఠం అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>3.తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>4.విద్యార్థులు చెప్పిన సమాధానాలను క్రోడీకరించడం<br>5.కరపత్రం అంటే ఏమిటో పరిచయంచేసి,కరపత్రాన్ని చదివించి ప్రశ్నలకు జవాబులు రాయిస్తాను.<br><br>**ఆలయ పరిరక్షణ అందరి బాధ్యత**<br>భక్తులారా!<br>ఆంధ్ర మహావిష్ణువు తెలుగువారి ఆరాధ్య దైవం. కృష్ణాజిల్లా శ్రీకాకుళంలో ఆంధ్ర విష్ణుదేవాలయం ఉంది. శ్రీకృష్ణదేవరాయలు ఈ దేవుణ్ణి దర్శించుకొని స్వామి ఆదేశం మేరకు తాను ఆముక్తమాల్యద గ్రంథం రాసినట్లు చెప్పాడు. నేను తెలుగు వల్లభుణ్ణి. నా భాష తెలుగు భాష. అది అన్ని భాషలకన్నా గొప్పది అని స్వామి స్వయంగా తనకు చెప్పినట్లు కూడా పేర్కొన్నారు. అటువంటి అరుదైన ఆంధ్ర విష్ణు దేవాలయాన్ని పరిరక్షించుకుందాం. మరింత అభివృద్ధి చేద్దాం. ఇది మనందరి బాధ్యత.<br>ఇట్లు,<br>**అఖిలాంధ్ర ఆలయ పరిరక్షణ సంఘం,**<br>అమరావతి | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>కరపత్రం నమూనా<br><br>**కరపత్రం**<br>నినాదం/సూక్తితో ప్రారంభించాలి<br>సమూహ వాచక సంబోధన,<br>విషయ విశ్లేషణ<br>తేదీ:...<br>సంబంధిత (సమూహం/బృందం/సంఘం మండలి) | 1.మీ భాష అంటే మీకు ఎందుకు ఇష్టమో చెప్పండి.<br>2.ఏది స్వర్గంతో సమానమైనదని రచయిత అన్నాడో రాయండి.<br>3.బంధువుల ఇంట్లో రచయితకు కనిపించిన కొత్త వాతావరణం ఏమిటో రాయండి?<br>**కరపత్రంపై ప్రశ్నలు**<br>1.ఆంధ్ర విష్ణు దేవాలయం ఎక్కడ ఉంది?<br>..............................................<br>2.ఈ కరపత్రం ప్రచురించింది ఎవరు?<br>....................................<br>3.నా భాష తెలుగుభాష –అని చెప్పింది ఎవరు?<br>..................................................<br>4.ఆముక్త మాల్యద గ్రంథం రాసింది ఎవరు?<br>...............................................<br>**ఇంటి పని:**<br>* కరపత్రాలను సేకరించి అవి వేటికి సంబంధించినవో తెలుసుకోండి.<br>కరపత్రాల ఉపయోగాన్ని ఊహించి రాయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

7 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౯ వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br><br>**సామార్ధ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలను తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>౯.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br> | 1.అత్త-మమ; పిన్ని-బాబాయి; బావ-బావమరిది... ఇలా మీకు తెలిసిన బంధు వాచక పదాలను పది రాయండి?<br>2.సత్యం' కుటుంబాన్ని చూసి రచయితకు 'మమకారం'ఎందుకు కలిగింది?<br>3. ఈ కథ "ఎందుకో నా కళ్ళల్లో నీటి పొర...." అని ముగుస్తుంది. ఆనందంతో వచ్చే కన్నీటిని ఏమంటాం?అవి ఎప్పుడు వస్తాయి?<br><br>**ఇంటి పని:**<br>* చర్చించిన లఘుప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి. |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) ౯866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10వ పీరియడ్ | వ్యక్తీకరణ- సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br><br> | 1.భాష విషయంలో రచయిత అభిప్రాయాలను వివరించండి.<br>2.మన భాషను సంస్కృతిని ఎందుకు వదిలేసుకుంటాం?”-దీనిపై మీ అభిప్రాయం రాయండి?<br>3.మీరు బంధువుల ఇంటికి వెళ్లినప్పుడు పిల్లలంతా ఒకచోట చేరి ఉండటంతో కనుల పండుగగా ఉంటుంది కదా! ఆ పిల్లల కేరింతలు,ఆటలు,పాటలు, చిన్న చిన్న తగాదాల గురించి మిత్రునికి లేఖ రాయండి?<br>**ఇంటి పని:**<br>* చర్చించిన వ్యాస ప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి.<br>* ఉత్తరం రాసే విధానాన్ని సాధన చేయండి. |


-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 8 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు**<br><br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.వాక్యాలలో వ్యతిరేఖార్థక పదాలను గుర్తింపజేసి విడిగా రాయిస్తాను. .<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>**అర్థాలు –సొంతవాక్యాలు**<br>1.మా మిత్రులందరూ సినిమాకి వెళ్లాలని ఉబలాట పడుతున్నారు. ఉబలాటం = కోరిక<br><br>**పర్యాయ పదాలు**<br>1 మహాత్ముల జీవనశైలి నన్ను ఆకర్షిస్తుంది.<br>వారు బతికే పద్దతి నిరాడంబరంగా ఉంటుంది.<br>జ) జీవనశైలి - బతికే పద్దతి<br><br>**వ్యతిరేఖపదాలు**<br>1.పండితుడు x పామరుడు<br>2. సరసం x విరసం<br><br>**ప్రకృతి – వికృతి**<br>స్త్రీ – ఇంతి | *సూచనల ఆధారంగా 'కారం'తో అంతమయ్యే పదాలను రాయండి.<br>1.ఈ పాఠం పేరు మమకారం.<br>2.ఎదుటి వారికి మేలు చేయడం .........కారం.<br>*పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలు రాయండి.<br>1. విహార యాత్రకు వెళ్లాలన్న మా ఉబలాటం చూసి మా ఉపాధ్యాయులు ముచ్చట పడ్డారు.<br>..............................................<br>2.బాపు,రమణలు ఒద్దికగా ఉండి జీవితాంతం స్నేహితులుగా ఉన్నారు.<br>..............................................<br><br>*కింది వాక్యాలలో పర్యాయపదాలు గుర్తించండి<br>1.మహాత్ముల జీవనశైలి నన్ను ఆకర్షిస్తుంది.<br>వారు బతికే పద్దతి నిరాడంబరంగా ఉంటుంది.<br>* కింది వ్యతిరేఖ పదాలను జతపరచండి..<br>1. పండితుడు (అ) దురదృష్టం( )<br>2. సరసం (ఆ ) పామరుడు( )<br>3. అదృష్టం (ఇ) విరసం ( )<br>*కింది ప్రకృతి –వికృతి పదాలను జతపరచండి.<br>1. ఆశ్చర్యం (అ) బయం ( )<br>2. భయం (ఆ ) ఇంతి ( )<br>3. స్త్రీ (ఇ) అచ్చెరువు ( ) |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పిరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ<br>పీరియడ్ | భాషాంశాలు | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br><u>సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు – సామాన్య-సంశ్లిష్ట వాక్యాలు</u><br><br>1.పదం,వాక్యాలు అంటే ఏమిటో తెల్పుతాను.<br>2.క్రియలు రకాలను తెలియజేస్తాను.<br>3.సమాపక,అసమాపక క్రియల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా వాక్య నియమాల పట్ల అవగాహనను కల్పిస్తాను..<br>5.రెండు సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా ఎలా మార్చవచ్చో ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియొక్క అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్<br>**క్రియలు**<br>సమాపక క్రియలు (పని పూర్తి అగునట్లు )<br>ఉదా; రాశాడు<br>వెళ్ళాడు<br>అసమాపక క్రియలు (పని అసంపూర్ణము)<br>రాసి<br>వెళ్ళి<br><br>**వాక్యాలు**<br>సామాన్య సంశ్లిష్ట సంయుక్త<br>1. సామాన్య వాక్యం : అసమాపక క్రియలు లేకుండా ఒక సమాపక క్రియ తో ముగిసే వాక్యాన్ని సామాన్య వాక్యమంటారు.<br><br>ఉదా: సురేష్ గుడికి వెళ్ళాడు.<br>మేరీ పుస్తకం తీసింది.<br>చందు కలం పట్టుకున్నాడు<br>} సమాపక క్రియలు | 1. క్రియలు ఎన్ని రకాలు? అవి ఏవి?<br>2. సమాపక క్రియలు అంటే ఏమిటి?<br>3.అసమాపక క్రియలు అంటే ఏమిటి?<br><br>**<u>ఇంటి పని:</u>**<br>1. వాక్యాలు ఎన్ని రకాలు? అవి ఏవి?<br>2. సామాన్య వాక్యాలకు ఉదాహరణలు రాయండి.<br>3. సమాపక, అసమాపక క్రియలకు పట్టిక రాయండి. |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 13 వ పీరియడ్ | భాషాంశాలు | **<u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u>**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**<u>సామార్ధ్యాల సాధన – వ్యాకరణాంశాలు – సామాన్య-సంశ్లిష్ట వాక్యాలు</u>**<br>1.పదం,వాక్యాలు అంటే ఏమిటో తెల్పుతాను.<br>2.క్రియలు రకాలను తెలియజేస్తాను.<br>3.సమాపక,అసమాపక క్రియల పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా వాక్య నియమాల పట్ల అవగాహనను కల్పిస్తాను..<br>5.రెండు సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా ఎలా మార్చవచ్చో ఉదాహరణల ద్వారా చూపుతాను .<br>6. వ్యాకరణాన్ని అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియొక్క అవగాహనను పరిశీలిస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్<br><br>1. సంశ్లిష్ట వాక్యం : ఒకటి కానీ అంతకంటే ఎక్కువ అసమాపక క్రియలు ఉండి ,చివరకు ఒక సమాపక క్రియతో ముగిసిన వాక్యాన్ని సంశ్లిష్ట వాక్యమంటారు.<br>ఉదా:<br>పద్మ నిద్ర లేచి, స్నానం చేసి ,బడికి వెళ్లింది.<br>↓ ↓ ↓<br>అసమాపక క్రియ అసమాపక క్రియ సమాపక క్రియ<br>(*సంయుక్త వాక్యం గురించి తరువాతి పాఠ్యాంశ్యంలో బోధించవలెను) | 1. ఈ క్రింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చండి.<br>గురువుగారు పాఠం చెప్తున్నారు.<br>గురువుగారు నవ్వుతున్నారు.<br>జ) గురువుగారు పాఠం చెప్తూ, నవ్వుతున్నారు.<br>అమ్మ బుజ్జగించింది. అమ్మ అన్నం పెట్టింది.<br>......................................................<br>**<u>ఇంటి పని:</u>**<br>1. కొన్ని సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి ఉదాహరణలు రాయండి.<br>2. కొన్ని సంశ్లిష్ట వాక్యాలలో క్రియలను గుర్తించండి.<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 |

## 9వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 14 వ పీరియడ్ | ప్రాజెక్ట్ వర్క్ | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – ప్రాజెక్ట్ వర్క్**<br>1. ప్రాజెక్ట్ వర్క్ కోసం తరగతి జట్లను సిద్ధం చేస్తాను.<br>2.గత ప్రాజెక్ట్ వర్క్ లో గల లోపాలు మరలా పునరావృతం కాకుండా తగు సూచనలు చేస్తాను.<br>3.ప్రాజెక్ట్ అంశాలు కు సంబంధించినా విశ్లేషణ చేస్తాను.<br>4.పొడుపు కథ అంటే ఏమిటి? పొడుపు కథల లక్ష్యం ఏమిటో వివరిస్తాను.<br>5.ప్రాజెక్ట్ వర్క్ కి సంబంధించిన అంశాలు ఎక్కడెక్కడ లభిస్తాయో సూచిస్తాను.<br>6. గ్రంథాలయ పుస్తకాలు, ఇంటర్నెట్ URL లు తెలియజేస్తాను.<br>7.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9. జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల<br>పొడుపు కథ<br>1. మనిషి ఆలోచనా శక్తికి పదునుపెట్టే వాక్యాలను,కథలను పొడుపు కథలు అంటారు.<br>2. వీటి సృష్టికర్తలు పల్లెప్రజలే.<br>3.ఇవి వాక్యాలు,పద్యాలు,కథల రూపంలో ఉంటాయి.<br>4.వీటిని వినోదంకోసం ఉపయోగించినా ఆసక్తిని,విజ్ఞానాన్ని కలిగిస్తాయి.<br>5.ఎలాగైనా వీటిలోని రహస్యం తెలుసుకోవాలనే కుతూహలంతో పాటు, గుట్టు విప్పి తన తెలివితేటలు నిరూపించుకోవాలనే తపనతో వీటివైపు ఆకర్షించబడతాడు.<br>6.లయ,ప్రాస,రాగం వంటివి ఉంటాయి.<br>ఉదా: అడ్డం కొస్తే చక్రం- నిలువు కొస్తే శంఖం<br>జ) ఉల్లిపాయ<br>ఏడుగురు అన్నదమ్ములం మేము.<br>విడివిడిగా ఉంటే చెప్పలేవు<br>కలిసి ఉంటే చెప్పగలవు<br>జ)........................ | **ఇంటి పని:**<br>పది పొడుపు కథలను సేకరించి ప్రదర్శించండి.<br>( మూడవ మూల్యాంకనం)<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047 |

# 10 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 15 వ పీరియడ్ | చమత్కార పద్యం & నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>**సామార్ధ్యాల సాధన – చమత్కార పద్యం**<br>1.చమత్కార పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.ఒకే పదానికి అనేక అర్థాలు చెప్పడాన్ని నానార్థాలు అంటారు అని నానార్థాల ద్వారా ఏర్పడే చమత్కారాన్ని పరిచయం చేస్తాను .<br>4.కొన్ని ఉదాహరణల ద్వారా నానార్థ ప్రయోగంతో కవులు ఎలా పుస్తకాలు రాశారో తెలుపుతాను. అందులకు రాఘవపాండవీయం పుస్తకం ఉదాహరణగా చెప్తాను.<br>5.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>6. కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా కొన్ని విభక్తి ప్రత్యయాలను ఉపయోగించి వాక్యాలలో విభక్తులను గుర్తించమని చెప్తాను. | నల్లబల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం,<br><br>ఒడలి నిండ కన్నులుండు నింద్రుడు కాడు<br>కంఠమందు నలుపు కాడు శివుడు<br>ఘణులుబట్టి చంపు పక్షీంద్రుడా? కాడు<br>దీని భావమేమి తెలుసుకొనుడు<br><br>జవాబు:....................<br><br> | **ఇంటి పని:**<br>పది పొడుపు కథలను సేకరించి ప్రదర్శించండి.<br>( మూడవ మూల్యాంకనం )<br><br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 15 వ పీరియడ్ | నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ప్రాజెక్ట్ వర్క్ ను మూల్యాంకనం చేసి సూచనలను చేస్తాను. మూడవ మూల్యాంకనానికి ఏర్పాట్లు చేసుకొంటాను.<br>**నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన**<br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.

** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.

మీ అక్షరార్చన.కామ్